జాన్వీకపూర్ తో సినిమా చేయను: రామ్ గోపాల్ వర్మ

8 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110


# కబురు

KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




సంపుటి : 23 సంచిక : 21 | ఆదివారం జనవరి 5 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5



## మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

- వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు
- మంత్రి సీతక్క వెల్లడి

కబురు,రంగారెడ్డి,జనవరి 4:
సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

2 లో

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు





- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

కబురు,హైదరాబాద్ జనవరి 4:
పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం

సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్



కబురు,హైదరాబాద్ జనవరి 4:
హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు.

02



## ప్రజావాణి ఉత్త ప్రహసనమే

మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శ

కబురు,హైదరాబాద్ జనవరి 4:
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా పీడనగా మారిందని, ప్రజావాణి ఉత్త ప్రహసనమేనని తేలిపోయిందని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు విమర్శించారు.

2 లో

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

## గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు

గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది

గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ





కబురు,న్యూఢిల్లీ,జనవరి 4:
వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు.

మిగతాది 2లో




## సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది..

కబురు,హైదరాబాద్ జనవరి 4:
మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కొనసాగుతున్న తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు.

మిగతాది 2లో

## యాదగిరిగుట్టలోని పరిశ్రమలో పేలుడు.. ఒకరి మృతి

కబురు,హైదరాబాద్ జనవరి 4:



2లో..

## మరింత వేగంగా పాస్‌పోర్టుల జారీ

- అపాయింట్‌మెంట్ గడువు 6-8 రోజులకు కుదింపు
- 2024లో 9.02 లక్షల దరఖాస్తుల పరిష్కారం
- హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి స్నేహజ వెల్లడి



కబురు,హైదరాబాద్ జనవరి 4:
పాస్‌పోర్టుల అపాయింట్‌మెంట్ విషయంలో హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం(ఆర్పీవో) అరుదైన మైలురాయిని చేరుకుందని స్థానిక పాస్‌పోర్టు అధికారిణి స్నేహజ తెలిపారు.

2 లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# హైడ్రా మరో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## సంపాదకీయం

# మానవాళికి ప్రకృతి శాపం!



'వాతావరణం కూడా ప్రభుత్వాల వంటిదే. అదెప్పుడూ చెడ్డగానే ఉంటుంది' అంటాడు బ్రిటిష్ వ్యంగ్య రచయిత జెరోమ్ కె. జెరోమ్. అది ముమ్మాటికీ నిజం. దేశంలో గత 123 ఏళ్లలో కనీవినీ ఎరగనంత స్థాయి ఉష్ణోగ్రతలు నిరుడు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) చేసిన ప్రకటన హడలెత్తిస్తోంది. అంతేకాదు... వచ్చే ఏడాది సైతం రికార్డులు బద్దలయ్యే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తోంది. మనదేశం మాత్రమే కాదు... ప్రపంచవ్యాప్తంగా కూడా నిరుటి ఉష్ణో గ్రతలు అధికంగానే ఉన్నాయని వివిధ దేశాల వాతావరణ విభాగాల ప్రకటనలు చూస్తే అర్థమవుతుంది.మన పొరుగునున్న చైనాలో 1961 నుంచీ పోల్చిచూస్తే గత నాలుగేళ్ల ఉష్ణోగ్రతలు చాలా చాలా ఎక్కువని అక్కడి వాతావరణ విభాగం తెలియజేసింది. నిజానికి 2024లో ప్రపంచ ఉష్ణో గ్రతల స్థితిగతులపై ఐక్యరాజ్యసమితి అనుబంధ ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) ఇంకా అధికారిక నివేదిక విడుదల చేయలేదు. అందుకు మార్చి వరకూ సమయం ఉంది. కానీ ఈలోగా కొన్ని కొన్ని అంశాల్లో వెల్లడైన వాతావరణ వైపరీత్యాలను అది ఏకరువు పెట్టింది.అవి చాలు... మనం ఆందోళన పడటానికి! వాటి ప్రకారం%-% నిరుడు జనవరి నుంచి సెప్టెంబర్ నెలలమధ్య ప్రపంచ ఉష్ణోగ్రతలు పారిశ్రామికీకరణకు ముందు కాలం నాటికంటే సగటున 1.54 డిగ్రీల సెల్సియస్ అధికం. అలాగే అంటార్కిటిక్ సముద్రంలో మంచు పలకలు మునుపటితో పోలిస్తే అధికంగా కరుగుతున్నాయి. ఉగ్రరూపం దాల్చిన వాతావరణం వల్ల నిరుడు మరణాలు, ఆర్థిక నష్టాలు కూడా బాగా పెరిగాయి.సాగర జలాల ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. సముద్ర మట్టాలు ఉన్నకొద్దీ పెరుగుతున్నాయి. నిరుడు ప్రపంచవ్యాప్తంగా రికార్డయిన 29 వాతావరణ ఘటనలను విశ్లేషిస్తే అందులో 26 కేవలం వాతావరణ మార్పులవల్ల జరిగినవేనని తేలిందని డబ్ల్యూఎంఓ తెలిపింది. ఈ ఉదంతాల్లో 3,700 మంది మరణించగా, లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని వివరించింది.స్వర్గనరకాలు మరెక్కడో లేవు... మన ప్రవర్తన కారణంగా ఆ రెండూ ఇక్కడే నిర్మితమవుతా యంటారు. వాతావరణం విషయంలో ఇది ముమ్మాటికీ వాస్తవం. మానవ కార్యకలాపాలే వాతా వరణ వైపరీత్యాలకు మూలకారణం. నూతన సంవత్సర సందేశంలో గత దశాబ్దకాలపు వార్షిక ఉష్ణోగ్రతలన్నీ రికార్డు స్థాయివేనని సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ప్రకటించారు. ఈ వినాశకర దోవ విడనాడాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన శాస్త్రం విస్తరిస్తోంది. వినూత్న ఆవిష్కర ణలు అందుబాటులోకొస్తున్నాయి. కానీ వీటిని చూసి విర్రవీగి, ప్రకృతి చేస్తున్న హెచ్చరికలను పెడ చెవిన పెట్టిన పర్యవసానంగా అది ఉగ్రరూపం దాలుస్తోంది. ప్రకృతి చెప్పినట్టు వింటూ అది విధించిన పరిమితులను శిరసావహించాలి తప్ప దాన్ని నిర్లక్ష్యం చేస్తే వినాశనం తప్పదని ఏటా వెలువడే నివేదికలు హెచ్చరిస్తూనే ఉన్నాయి. కానీ వినేదెవరు? లాభార్జనే తప్ప మరేమీ పట్టని పరిశ్రమలు, అభివృద్ధి పేరిట ఎడాపెడా అనుమతులు మంజూరు చేస్తున్న పాలకులు, వాతావరణం నాశనమవు తున్నదని గ్రహించే చైతన్యం లోపించిన ప్రజలు పర్యావరణ క్షీణతకు దోహదపడుతున్నారు. అయి దేళ్లకోసారి వచ్చే ఎన్నికల్లో పర్యావరణ పరిరక్షణ అంశం ఏనాడూ ప్రస్తావనకు రాదు. మన దేశంలోనే కాదు... ప్రపంచంలో వాతావరణ శిఖరాగ్ర సదస్సుల వంటివి నిర్వహించినప్పుడు తప్ప మరెక్కడా పర్యావరణం గురించి చర్చ జరగటం లేదు.ఇది ప్రకృతి విధ్వంసానికి పాల్పడే పారిశ్రామికవేత్తలకూ, పాలకులకూ చక్కగా ఉపయోగపడుతోంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి జరగాల్సిందే. అందుకవసరమైన చర్యలు తీసుకోవాల్సిందే. కానీ అభివృద్ధి అవసరాల కోసం పర్యావరణాన్ని బలిపెట్టే విధానాలు మొత్తంగా మానవాళికే ప్రమాదకరం.

ర్యావరణ ముప్పు ముంచుకొస్తున్నదనే విషయంలో ఎవరూ పెద్దగా విభేదించటం లేదు. కానీ దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలే నత్తనడకన ఉంటున్నాయి. ప్రపంచంలో కర్బన ఉద్గా రాల తగ్గింపునకు 2015 పారిస్ శిఖరాగ్ర సదస్సు నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. చెప్పాలంటే ఆ దిశగా ఎంతోకొంత అడుగులేస్తున్నది మనమే. ఆ శిఖరాగ్ర సదస్సు 2050 నాటికి భూతాపం పెరుగుదలను 2 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ నిలువరించాలన్న సంకల్పాన్ని ప్రకటించింది. అయితే దాన్ని చేరుకోవటానికి వివిధ దేశాలు ఇచ్చిన హామీలు ఏమాత్రం సరిపోవన్నది శాస్త్రవేత్తలు చెబుతున్న మాట.వాతావరణానికి తూట్లు పొడవటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న సంపన్న రాజ్యాలు బడుగు దేశాలకు హరిత ఇంధన సాంకే తికతలను అందించటంలో, అందుకవసరమైన నిధులు సమకూర్చటంలో ముఖం చాటేస్తున్నాయి. వాతావరణ మార్పుపై చెప్తున్నదంతా బోగస్ అనీ, పారిస్ ఒడంబడిక నుంచి తాము వైదొలగు తున్నామనీ అమెరికాలో క్రితంసారి అధికారంలోకొచ్చినప్పుడే ప్రకటించిన ట్రంప్... ఈసారి కూడా ఆ పనే చేస్తారు.ప్రపంచ దేశాల మాటెలావున్నా ఈ ఏడాది సైతం ఉష్ణోగ్రతలు భారీగా నమోదుకావొచ్చన్న సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని రిజర్వ్ బ్యాంక్ మొదలుకొని అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలూ అట్టడుగు స్థాయివరకూ తగిన వ్యూహాలు రూపొందించుకోవాలి.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

మొదటిపేజీ తరువాయి

షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

# యాదగిరిగుట్టలోని పరిశ్రమలో పేలుడు.. ఒకరి మృతి

మొదటిపేజీ తరువాయి

**పెద్దకందుకూరు:**
యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

# ప్రజావాణి ఉత్త ప్రహసనమే

మొదటిపేజీ తరువాయి

సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ఆధారంగా ప్రజావాణి ఉత్తి డొల్ల అని తేలిపోయిందని పేర్కొంటూ.. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో నిత్యం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పి.. పేరు మార్చి ప్రజావాణిని చేశారు. సీఎం రేవంత్ కేవలం ఒకే ఒక్కరోజు హాజరై, 10 నిమిషాలపాటు మాత్రమే ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. దీన్నిబట్టి ప్రజాదర్బార్ పట్ల ఆయన చిత్తశుద్ధి ఏపాటిదో తేటతెల్లమైపోయింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణికి 2024 డిసెంబరు 9 నాటికి 82,955 వినతులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఇందులో కేవలం 43,272 మాత్రమే పరిశీలన కిందకు వస్తాయని అంటున్నారు. దాదాపు 50 శాతం ప్రజావాణి పిటిషన్లను అధికారులు తిరస్కరించినట్లు సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన సమాచారం ద్వారా వెల్లడైంది. పరిశీలనకు తీసుకున్న వాటిల్లోనూ 27,215 మాత్రమే పరిష్కారానికి నోచుకున్నాయని అధికారులే చెబుతున్నారు. ఆ ఫైళ్లను మూసివేస్తున్నట్లు క్షేత్రస్థాయిలో ఫిర్యాదులు వస్తున్నాయి" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# మరింత వేగంగా పాస్‌పోర్టుల జారీ

మొదటిపేజీ తరువాయి

అపాయింట్‌మెంట్ కోసం 2023 సంవత్సరంలో 22 రోజులు పట్టేదని... పోలీసు, తపాలా శాఖల సహకారంతో 2024లో 6-8 రోజులకు కుదించినట్లు వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ... "ఆర్పీవో హైదరాబాద్ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 5 పాస్‌పోర్టు సేవాకేంద్రాలు(పీఎస్‌కే), 14 పోస్ట్ ఆఫీస్ పాస్ట్‌పోర్టు సేవాకేంద్రాలు(పీవోపీఎస్‌కే) పనిచేస్తున్నాయి. వీటి ద్వారా 2024లో ప్రతిరోజూ సగటున 4,200 దరఖాస్తులను పరిశీలించాం. పాస్‌పోర్టుల జారీ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సేవలతో కలిపి 9.02 లక్షల దరఖాస్తులను పరిష్కరించాం. నిజామాబాద్‌లో సాధారణ అపాయింట్‌మెంట్లను మరుసటి పనిదినంలో, పీవోపీఎస్‌కేలో వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకొచ్చాం. వరంగల్‌లో అత్యధికంగా రోజుకు 130కిపైగా, మిగతా కేంద్రాల్లో 90 చొప్పున దరఖాస్తులు వస్తున్నాయి. తత్కాల్ పాస్‌పోర్టులు 1-3 పనిదినాల్లోనే జారీ చేస్తున్నాం. సాధారణ పాస్‌పోర్టులన్నీ పోలీసు ధ్రువీకరణ సమయం మినహా 5-7 పనిదినాల్లో జారీ అవుతున్నాయి. సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ప్రతి గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాం. దీని ద్వారా గతేడాది 30 వేల మందికి పైగా నేరుగా సమస్యలు చెప్పుకొన్నారు. మెయిల్స్ ద్వారా వచ్చిన 10 వేలకుపైగా ఫిర్యాదులను పరిష్కరించాం. సంచార పాస్‌పోర్టు సేవల కోసం ప్రత్యేక వ్యాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. 2025లో ఇంతకంటే ఉత్తమ పనితీరును కొనసాగిస్తాం" అని వివరించారు. "విదేశాలకు వెళ్లేవారి ఇమ్మిగ్రేషన్ ప్రక్రియలో ధ్రువపత్రాల ధ్రువీకరణ అత్యంత కీలకం. దరఖాస్తుదారుల పత్రాలు సరైనవేనంటూ అటెస్టేషన్, అపోస్టిల్ ద్వారా ధ్రువీకరిస్తారు. ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి చాలామంది దిల్లీకి వెళుతున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం హైదరాబాద్ ఆర్పీవోలోనూ ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. అయితే, మొదట రాష్ట్ర సచివాలయంలోని సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ)కు దరఖాస్తు సమర్పించాలి. వారు పత్రాలన్నీ పరిశీలించి ఒక ఏజెన్సీకి అప్పగిస్తారు. అక్కడ నుంచి ఆర్పీవోకి వస్తాయి. ఇక్కడ మిగతా ప్రక్రియ పూర్తయ్యాక... అటెస్టేషన్, అపోస్టిల్ చేసి, స్టిక్కర్‌తోపాటు స్టాంపు వేసి సంతకం చేస్తారు" అని స్నేహజ తెలిపారు.

# సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది..

మొదటిపేజీ తరువాయి

"వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలి. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలి" అని కిషన్ రెడ్డి అన్నారు.

కబురు
KABURU TELUGU DAILY
ఆదివారం జనవరి 5 2025

# రన్నింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గెరిగంటి లక్ష్మినారాయణ



కబురు న్యూస్ కామారెడ్డి, జనవరి 4

హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో స్టేట్ నేషనల్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలలోజరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా శనివారం 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన గెరిగంటి లక్ష్మినారాయణ 10 కిలోమీటర్ల దూరాన్ని 47 నిమిషాల్లో పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 4వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

# ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన...



కబురు న్యూస్,బోధన్ జనవరి 04..

జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బోధన్ ఆర్టీఏ, లయన్స్ క్లబ్ బోధన్ వైటల్ ల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఏసీపీ శ్రీనివాస్ విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనం ధ్రువీకరణ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిపో మేనేజర్ శ్రీనివాస్, లయన్స్ ప్రతినిధులు లంక రవి, నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అంధులకు ప్రభుత్వం చేయూత అందిస్తుంది.. జిల్లా కలెక్టర్





కబురు న్యూస్ కామారెడ్డి, జనవరి 4

అంధుల కోసం లూయిస్ బ్రెయిల్ ప్రత్యేకంగా లిపిని కనుగొన్న అక్షర ప్రదాత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్ అన్నారు. శనివారం లూయీ బ్రెయిన్ 216వ జన్మదిన వేడుకలను కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధులు విద్యనభ్యసించడానికి బ్రేలి లో అక్షరాలను కనుగొన్న వ్యక్తి అని, ఎన్నికల్లో ఆంధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బ్రెయిలీ లిపిలో బ్యాలెన్స్ పేపర్ ను కూడా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ వారిచే ప్రయిలీ లిపిలో ప్రచురించబడిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రమీల, రోచిష్మ, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు శివకుమార్ గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయాలి

**- పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ**




కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 04 :

నిజామబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగ అప్ గ్రేడ్ చేయాలని పి.డి.ఎస్.యు.విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కళాశాల నుండి కంటేశ్వర్ చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.యస్.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేట్ చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యూ విద్యార్థు సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళనలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సలహాదారులైన షబ్బీర్ అలీ ని,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని,జిల్లా అధికారులను కలవడం జరిగిందని అదే సందర్భంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాల గా అప్ గ్రేడ్ చేస్తామని మంత్రివర్గం కూడా హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇంజనీరింగ్ కాలేజీ నిజామబాద్ జిల్లాకు కేటాయిస్తామని హామీ ఇచ్చారని,కానీ ఇప్పటివరకు ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేస్తున్నామని జీవో జారీ చేయకపోవడం అన్యాయమన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో కూడా నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల కావాలని ఏ ఒక్క ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అడగకపోవడం స్థబ్దంగా ఉండడం బాధాకరమన్నారు.వెంటనే నిజామాబాద్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,అధికారులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్ గ్రేడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. నగర నాయకులు నసీర్,నాగేష్, శ్రీకాంత్,లక్ష్మణ్,తరుణ్,అఖిల్,ఆశిష్,నిఖిల్ లతో కళాశాల కమిటీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయి







**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

కబురు న్యూస్,నిజామాబాద్ జనవరి 04 :

స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ వారి జిల్లా అందుల వనరుల కేంద్రంలో నిర్వహించిన లూయి బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.లూయి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చెప్పులు కుట్టే టుంబంలో జన్మించి,రెక్కడితే కాని కడుపు నిండని పరిస్థితుల్లో చిన్న వయసులో ప్రమాదవాషత్తు కంటి చూపు కోల్పోయిన చదువుకోవాలనే తపనే ఈ రోజు ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత శక్తిగా ఏదిగిన వ్యక్తి లూయి అని కొనియాడారు.అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ అని తనతో పాటు తోటి అంధులైనవారి జీవితాల్లో వెలుగులు నింపాలనే తపనతో అంధుల కోసం ప్రతేక లిపిని నిర్మించడం జరిగిందని అన్నారు.బ్రెయిల్ లిపిని అందించి అంధులకు విద్య ప్రధానం చేసిన మహనీయుని దినోత్సవాన్ని జనవరి 4 ప్రపంచ బ్రెయిల్ దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు. అటువంటి మహనీయుడు బ్రతికిఉన్నప్పుడు అతని లిపిని గుర్తించలేదని చనిపోయిన తరువాత గుర్తించిన,ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా బ్రెయిల్ లిపిని అభివృద్ధి చేసి అంధులందరికి ఉచితంగా విద్య అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థులందరు కూడా లూయి ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు నేడు వివిధ ప్రభుత్వ శాఖల్లో అంధులు ఉద్యోగాలు చేస్తున్నారు అంటే ఆనాడు లూయి అందించిన లీపి అని గుర్తు చేసారు.పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్న సంకల్పం గట్టిగ ఉంటే అనుకున్న లక్ష్యం తప్పకుండ చేరుకుంటాం కాబట్టి మీరు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని రాణించాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల నుండి తగిన సహాయ సహకారాలు అందేవిదంగా కృషి చేస్తానని అంధుల హక్కులైన విద్య ,వైద్యం అందించే దిశగా ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ ,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ ప్రతిమరాజ్ ,మండల విద్యాధికారి వెంకటనారాయణ గౌడ్,స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రికన్స్ట్రక్షన్ కార్యదర్శి సిద్దయ్య,బీజేపీ నాయకులు సాయిరాం,శ్రీధర్,అందుల ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సాయన్న,సాగర్,ఆరోగ్యరాజు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.స్నేహ సొసైటీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అందులు,మానసిక దివ్యంగులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఆర్అండ్ బి అధికారుల సమీక్షలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 04 :



నగరంలోని సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపైన అధికారులతో చర్చించి తగు సూచనలు అందించారు.నాగారం,కలెక్టరేట్ బైపాస్ లో నిర్మించిన 648 డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మతులకు ఇటీవల ప్రభుత్వం నుండి విడుదల అయినా 1.25 కోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బ్లాక్ వైస్ విభజించి వీలైనంత త్వరగా మరమ్మతులు ప్రారంభించి పనులు పూర్తి చేయాలనీ సూచించారు.నగరంలో వర్ని రోడ్ నుండి నాగారం వరకు,బస్వాగార్డెన్ రోడ్,రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి దత్తాత్రేయ గుడి వరకు మంజురైనా నాలుగు రోడ్ల నిర్మాణం,దత్తాత్రేయ గుడి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులు,కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు.నగరంలో రోడ్ల మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

# జాతీయస్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ లో రాణించాలి

- కబడ్డీ సంఘమ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య ,గంగాధర్ రెడ్డి
- జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు అనిల్...
- అభినందించిన జిల్లా కబడ్డీ సంఘం...

కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,జనవరి 04 :




జనగామలో జరిగిన అండర్ ట్వంటీ 50 బాలుర రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు అనిల్ ఎంపికైనట్లు జిల్లా కమిటీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఏ లింగయ్య గంగాధర్ రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.అనిల్ ముప్కల్ ఇండోర్ స్టేడియంలో కబడ్డీ క్రీడలో శిక్షణ పొంది ఎదిగి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడని పేర్కొన్నారు.జాతీయ స్థాయిలో సైతం రానించి జిల్లా కబడ్డీ సంఘానికి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపిక పట్ల జిల్లా కబడ్డీ సంఘం ట్రెజరర్ సురేందర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు బొబ్బలి నరసయ్య రాజ్ కుమార్,కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్,జాతీయ క్రీడాకారులు శ్రవణ్ రెడ్డి రాజేందర్ గజన్ లాల్ వినోద్ గంగారెడ్డి శశాంక్ తదితరులు అభినందించారు.

# మధుమాలాంచ పాఠశాలలో షీ టీమ్ అవగాహన...










**కబురు న్యూస్, బోధన్ జనవరి 04..**
బోధన్ డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లో గల మధుమలాంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీమ్ సిబ్బంది విజయ్, గౌతమి లు షీ టీమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే నేరాల గురించి, టి-సేఫ్ యాప్, డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జేజే చట్టం, సైబర్ నేరాల గురించి తెలియజేసినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వద్నాల నరేందర్, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆలయ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి విరాళం అందించిన మైనార్టీ నాయకులు



**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 4**

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలోని వెంకటేశ్వర, రుక్మిణి పాండురంగ సమేత, జోడ్ హనుమాన్ ఆలయ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి గాంధారి మండలంలోని సీతయిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు అంజాద్ ఖాన్ 11000 వేల రూపాయలు విరాళం అందించి తన దాతృత్వాన్ని చాటారు. విరాళం అందించిన మైనార్టీ నాయకున్ని ఆలయ కమిటీ సభ్యులు శాలువ జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగులూరి శ్రీనివాస్, విట్టల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మంత్రి గణేష్,కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్, అంబర్ సింగ్, బండి సాయిలు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఎస్.పాయింట్ కార్మికులకు రేషన్ డీలర్ల మద్దతు...



**కబురు న్యూస్, బోధన్ జనవరి 04..**
బోధన్ పట్టణంలోని గంజ్ లో గల ఎంఎల్ఎస్ పాయింట్ ఎదుట నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న కార్మికులకు శనివారం రేషన్ డీలర్లు మద్దతు పలికారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. హమాలీల దీక్ష వలన రేషన్ షాపులకు రేషన్ బియ్యం సరఫరా నిలిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన బాపూజీ వచనాలయ ప్రతినిధులు

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 04 :**



నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును అన్ శనివారం బాపూజీ వచనాలయ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసిసి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా బాపూజీ వచనాలయ కమిటీ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ బాపూజీ వచనాలయాన్ని సందర్శించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరామని తెలిపారు.తెలంగాణలోని అతిపెద్ద డిజిటల్ లైబ్రరీగా బాపూజీ వచనాలయాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు.కులాలకు,మతాలకు అతీతంగా బాపూజీ వచనాలయం వేదికగా నిలబడుతుందన్నారు.ఈ సందర్భంగా ఉర్దూ అకాడమి చేర్మెన్ తాహేర్ బిన్ హందన్ మాట్లాడుతూ,ఉన్నత చదువుల కోసం ఎన్నో సంవత్సరాలగా ఈ లైబ్రరీ తోడ్పాటు అందించిందని అన్నారు.విద్యార్థుల కోసం వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల బుక్స్ ని అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే బాపూజీ వచనలయాన్ని సందర్శిస్తానని తెలిపారని అన్నారు.నూతన కమిటీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మీసాల సుధాకర్ రావు,ఉపాధ్యక్షులు బీడి.దాస్,సంయుక్త కార్యదర్శి ఏఎస్. సాంబయ్య,సభ్యులు ప్రతాప్ రుద్ర, జగన్,ఆమందు విజయ్,అరేట్టి లక్ష్మి నారాయణ,పాటి అనిల్ రెడ్డి,గోవింద్, ప్రసాద్, జవర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు అందజేస్తాం... మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

**కబురు న్యూస్ బాన్సువాడ, జనవరి 4**



బాన్సువాడ నియోజకవర్గం లోని ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఏ విధంగా సహాయ సహకారాలు కావాలన్నా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహకారం కోసం ఎమ్మెల్సీ కవిత ప్రోత్సాహంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని నియోజకవర్గ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహకారం కోసం ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆమె తక్షణమే స్పందించి బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సహకారమైన అందించేందుకు తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహకారం కోసం బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజలు సంప్రదించి తమ వివరాలను అందజేసినట్లయితే వారికి సహకారం అందించేందుకు తాము ముందు ఉంటామన్నారు.

## పీసీసీ చీఫ్ ను కలిసిన ప్రైవేట్ కాలేజి మేనేజ్ మెంట్

**కబురు న్యూస్,నిజామాబాద్,జనవరి 04 :**



పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు శనివారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు.దీంతో మహేష్ కుమార్ గౌడ్ స్పందించి సాధ్యమైనంత త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్, అధికార ప్రతినిధి అరుణ్ కుమార్,సుజన్ రెడ్డి,మిగతా యాజమాన్య ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## బహిరంగ సభకు మైనార్టీలు అధిక సంఖ్యలో తరలి రావాలి... జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్

**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 4**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు సంవిధాన్ బచావో ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మైనార్టీ శాఖ పిలుపుమేరకు ఆదివారం హైదరాబాదులోని కులీ కుతుబ్షా గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు ఆల్ ఇండియా మైనార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ ఘాడీ అధ్యక్షతన నిర్వహించే బహిరంగ సభకు జిల్లాలోని మైనార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాని విజయవంతం చేయాలని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలేఖ్ ఆన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి అధిక సంఖ్యలో మైనార్టీలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అసద్ బీన్ మోసిన్, షాహబ్,మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ నబీ, వహాబ్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అఫ్రోజ్, కమురుద్దీన్, అజీమ్ మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపిన సివిల్ సప్లై హమాలీలు.. దుబాస్ రాములు



**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 4**

సివిల్ సప్లై హమాలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ లో హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హామాలీలకు పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని, హమాలీలకు 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, మహిళ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పని భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, చిన్న సాయిలు, పు సాయిలు ,గంపల సాయిలు, రేంజర్ల హన్మండ్లు,, భూధవ్వ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రో ఇండస్ట్రీస్ సంబంధించిన భూములను కబ్జాలకు గురికాకుండా చూడాలి.... కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్






**కబురు న్యూస్ మేడ్చల్, జనవరి 4**
రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ సంస్థకు సంబంధించిన భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని కబ్జా చేసిన భూములను ఆగ్రోస్ సంస్థకు చేపట్టేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డిలను వారి కార్యాలయలలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో ఆగ్రో ఇండస్ట్రీ సంబంధించిన భూములను కొంతమంది కబ్జాలు చేస్తున్నారని కబ్జాలో ఉన్న వారిని అక్కడినుండి తొలగించి ప్రభుత్వ భూములను కాపాడే విధంగా కృషి చేయాలన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాట్ల పనులను పరిశీలించిన పోచారం

**కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 4**





బాన్సువాడ పట్టణంలో నూతనంగా నిర్మించిన ఎక్సైజ్ కార్యాలయంతో పాటు, అమృత్ 2.0 పథకంలో భాగంగా మంచినీటి సరఫరా శంకుస్థాపన ఏర్పాట్ల పనులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేయుచున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఎక్సైజ్ సీఐ యాదగిరి రెడ్డి, ఎస్సై తేజస్విని, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు ఎజాస్, నార్ల రవీందర్ గుప్తా, నరసన్నచారి, అఫ్రోజ్, నార్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో నుంచి గొలుసు అపహరణ

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్, జనవరి 04 :**



తెల్లవారుజామున ఇంటి ఎదుట వాకిలి ఊడుస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి గెలుసు ఎత్తుకెళ్లిన ఘటన నగరంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం గౌతమ్ నగర్ లో అనసూయ అనే మహిళ నివాసం ఉంటుంది. ఎప్పటిలాగే శనివారం తెల్లవారు జామున తన ఇంటి ముందు వాకిలి ఊడుస్తోంది.ఈ సమయంలో ఒక దుండుగుడు అటువైపు నడుచుకుంటూ వచ్చి వృద్ధురాలి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కుని పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిజాం షుగర్స్ పునరుద్ధరణకు ప్రభుత్వం సానుకూలం

- రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యేలు,కేన్ కమిషనర్ వెల్లడి...
- చెరకు సాగుకు ముందుకు రావాలని పిలుపు...










**కబురు న్యూస్,నిజామాబాద్, జనవరి 04 :**

చెరకు రైతుల చిరకాల వాంఛ అయిన నిజాం చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, పోచారం శ్రీనివాసరెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ వెల్లడించారు. నిజాం షుగర్స్ ను పునః ప్రారంభించే చర్యల్లో భాగంగా శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని సరయు ఫంక్షన్ హాల్ లో స్థానిక శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన చెరకు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్యేలతో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర రావు తదితరులు సదస్సులో భాగస్వాములయ్యారు.చెరకు సాగుకు స్థానికంగా గల అనువైన పరిస్థితులు,చెరకు పంటతో సమకూరే లాభాలు,అందుబాటులోకి వచ్చిన ఆధునిక యంత్ర పరికరాలు,అధిక దిగుబడిని అందించే వంగడాలు,చెరకు సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు తదితర విషయాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్,విజయ్ కుమార్ తదితరులు రైతులకు అవగాహన కల్పించారు.దశాబ్ద కాలం క్రితం వరకు కూడా కొనసాగిన నిజాం షుగర్స్ వివిధ కారణాల వల్ల 2015 నుండి మూతపడగా,ఈ కర్మాగారాన్ని తిరిగి తెరిపించి క్రషింగ్ చేపట్టాలంటే ప్రతిరోజూ కనీసం 3500 మెట్రిక్ టన్నుల చెరకు నిల్వలు అవసరం అవుతాయని, ఏడాదిలో 130 రోజుల వరకు గానుగ ఆడించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు చెరకు సాగుకు ముందుకు వస్తే ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని భరోసా కల్పించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని పునరుద్ధరింపజేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం నిజాం షుగర్స్ ను తెరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రికి సూచించగా, సీఎం సానుకూల వైఖరితో అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఫ్యాక్టరీకి సంబంధించి పెండింగ్ లో ఉన్న సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. చెరకు పంట సాగుకు రైతులు సంసిద్ధత తెలిపితే, కర్మాగారాన్ని తెరిపించి నిజాం షుగర్స్ కు పూర్వ వైభవం చేకూరుస్తామని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు. చెరకు ఫ్యాక్టరీకి అనుబంధంగా ఉన్న డిస్టిల్లరీ యూనిట్ ను కూడా తెరిపించాలని ధృఢ సంకల్పంతో ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇప్పటికే ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేసేందుకు ఎన్ని నిధులు వెచ్చించాల్సి వస్తుందనే దానిపై అధికారులు ప్రాథమికంగా అంచనాలు రూపొందించారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయంగా అధిక లాభాలను అందించే చెరకు పంటను సాగు చేయాలని సూచించారు. ఆధునిక యాంత్రీకరణ అందుబాటులోకి వచ్చి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గించుకునే వెసులుబాటు ఉందని, అధిక దిగుబడులను అందించే వంగడాలను విత్తుకుని సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తే ముమ్మాటికీ చెరుకు లాభసాటి పంట అని అన్నారు.

షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ మాట్లాడుతూ, రైతుల కోరిక మేరకు నిజాం షుగర్స్ పునరుద్ధరణకు సంబంధించి ప్రభుత్వం సానుకూల వైఖరితో ముందుకెళ్తోందని అన్నారు. ఈ దిశగా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించగా, ఇటీవలే కమిటీ క్షేత్రస్థాయి సందర్శన జరిపిందని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం సుమారు 190 కోట్ల రూపాయల బకాయిలను కూడా చెల్లించిందని అన్నారు. అయితే కనీసం 16 వేల నుండి 18 వేల ఎకరాల విస్తీర్ణంలో చెరకు పంటను సాగు చేస్తే ఫ్యాక్టరీలో క్రషింగ్ జరపవచ్చని సూచించారు. చెరకు సాగుకు ముందుకు వచ్చే రైతులకు ప్రభుత్వం తరపున సబ్సిడీపై విత్తనాలను సమకూర్చడంతో పాటు అన్ని విధాలుగా తోడ్పడును అందిస్తామని అన్నారు. ఫ్యాక్టరీ పరిధిలోని ఆయా గ్రామాల రైతుల నుండి చెరకు పంట సాగు చేసే విషయమై అభిప్రాయాలను సేకరించి, స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లాలన్నదే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, చెరకు పంట సాగు పై రైతుల అభిప్రాయాలను తెలుసుకుని, ప్రభుత్వం నుండి వారు ఏమి ఆశిస్తున్నారనే విషయాలను తెలుసుకునేందుకు వీలుగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. కాగా, ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలతో పాటు సకాలంలో బిల్లుల చెల్లింపులపై స్పష్టమైన హామీ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సెంటివ్ కు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ప్రోత్సాహకాన్ని జోడించి ఇవ్వాలని, డ్రిప్ పరికరాలు, హార్వెస్టర్లు, సోలార్ ఫెన్సింగ్, ఇతర ఆధునిక యంత్ర పరికరాలకు సబ్సిడీని వర్తింపజేయాలని ఈ సందర్భంగా రైతులు కోరారు.ఈ సదస్సులో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,సంబంధిత శాఖల అధికారులు,అధిక సంఖ్యలో చెరకు రైతులు పాల్గొన్నారు.

## తపస్ డైరీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**కబురు న్యూస్, బాన్సువాడ, జనవరి 4**

బాన్సువాడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం తపస్ ఉపాధ్యాయ సంఘ డైరీ,క్యాలెండర్ ను సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూనేకర్ సంతోష్, మహిళా కార్యదర్శి ఉమాదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్, రమేష్ కుమార్, వేద ప్రకాష్, అరుణ్ కుమార్, తారాచంద్, సాయిలు ,శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన కార్మికులు



**కబురు న్యూస్, బాన్సువాడ జనవరి, 4**

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు బైఠాయించి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి రాగానే కార్మికులకు కనీస వేతనం 26 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, కార్మికులకు ఈఎస్ఐ ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు బుజ్జి గారి సాయిలు, రాజు, సాయిలు, వెంకట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...
- రోడ్డు భద్రతా ప్రమాణాలపై విస్తృత అవగాహన కల్పించాలి...
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...





**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 04 :**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవం ప్రాధాన్యతను గుర్తిస్తూ, ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను నిర్వహించాలని, విద్యార్థులు, చిన్నారులలో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ర్యాలీలు చేపట్టాలని అన్నారు. రవాణా, పోలీస్, విద్యాశాఖలు, రోడ్లు - భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుపాన్లు,వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు,ప్రాణాంతక వ్యాధులతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల కారణంగా అత్యధికంగా ప్రాణనష్టం సంభవిస్తుందని ఆందోళన వెలిబుచ్చారు.ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు గాను రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రతా ప్రమాణాల ఆవశ్యకత గురించి పాఠ్యాంశాల్లో పొందుపర్చేలా చూస్తామని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో మళ్ళీ జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.కాగా,రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని,వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు,ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని,నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్,అదనపు డీసీపీ బస్వారెడ్డి,డీటీసీ దుర్గప్రమీలా, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పోచారం ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎజిపి లక్ష్మీనారాయణమూర్తి

**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 4**

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకమైన మహదేవ్ లక్ష్మి నారాయణ మూర్తి శనివారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిపి లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాది రమాకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు



# సంక్రాంతి సంబరాలు 2025

**కబురు న్యూస్, రామగిరి జనవరి 4.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న వడ్లమూడి లోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మరియు రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 04 తేదీన నిర్వహించిన సంక్రాంతి సంబరాలు 2025 కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల అభ్యుదయ రైతులకు సంక్రాంతి పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వ్యవసాయం పురాతనమైన వృత్తి అని మనందరికీ ఆహారం అందిస్తున్న వ్యవసాయంపై చిన్నచూపు తగదని, వ్యవసాయం లాభసాటిగా మార్చుకునేందుకు ఉన్న అన్ని అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. నేలను నమ్ముకుని పొలంలోనే అనేక



ప్రయోగాలు చేస్తూ సత్ఫలితాలు సాధించి రైతు లోకానికి ఆదర్శంగా నిలిచిన 250 రైతు కుటుంబాలను సత్కరించారు. ఇందులో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ ప్రకృతి సేంద్రీయ విధానం లో పురాతన వరి విత్తనాలు సాగు చేస్తూ భవిష్యత్ తరాల కోసం భద్రపరుస్తున్న రైతుల కేటగిరిలో సంక్రాంతి పురస్కారంకు ఎంపిక చేసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె నాయుడు మరియు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మరియు విజ్ఞాన్ గ్రూప్ సంస్థల చైర్మన్ శ్రీ లావు రత్తయ్య రైతు నేస్తం ఫౌండేషన్ అధినేత వై వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా జ్ఞాపిక మరియు ప్రశంష పత్రం అందజేశారు.

## హనుమకొండ వాస్తవ్యులు తోట కిషన్ రావు తోట హైమావతి సహకారంతో ఒక పూట దివ్యాంగులకు భోజనం ఏర్పాటు



**కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 4**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు తోట కిషన్ రావు తోట హైమావతి పుణ్య దంపతులు వారి కుమారుడు తోట సిద్ధార్థ మన ఆశ్రమాల్లో ఉన్న దివ్యాంగ పిల్లలందరికీ ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. వారు తప్పనిసరిగా వీలు చూసుకొని మన ఆశ్రమానికి ఒకసారి వచ్చి మా దివ్యాంగ పిల్లలందరికీ వారి ఆశీస్సులు ఇవ్వాలని ఆ పేరెంట్స్ కమిటీ కోరుకుంటుంది. వారికి భగవంతుడు అన్ని విధాలుగా సహకరించాలని మా పేరెంట్స్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి.....

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 4**

ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు మాట్లాడారు. మానకొండూరు మండలం వన్నారం గ్రామం మాజీ సర్పంచ్ పోలాడి రామారావు ఇటీవల మృతిచెందగా, సమాచారం తెలుసుకున్న మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ఇదే గ్రామానికి చెందిన బండ రాధమ్మ అనే అనే మహిళ మృతిచెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నట్లు రామారావు తెలిపారు. తాజా మాజీ జెడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, పోలాడి రామారావు, జనగామ దేవేందర్ రావు, భాకారపు రాములు తదితరులు ఉన్నారు.



## ప్రపంచంలో అతి పెద్ద సాంస్కృతిక విప్లవం.

(వెయ్యి గొంతులు -లక్ష దప్పులు )

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 4**

ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కళ ప్రదర్శనను విజయవంతం చేయండి. కేశపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఉన్నటువంటి మహిళ డప్పు కళాకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు అనే కళా ప్రదర్శన విజయవంతం చేయాలని కోరడంతో ఆనందంగా డప్పు కొడుతూ దరువు వేస్తూ, ఘన స్వాగతం పలికి మేము సైతం ఆ గొప్ప కార్యంలో పాల్గొంటామని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా కళా నాయకులు పుల్ల వెంకన్న డప్పు మాస్టర్ అందాసి డప్పు నారాయణ అంబాల శ్రీరామ్ లు పాల్గొన్నారు.



## ఒక కోటి ఎనబై లక్షల నిధులు అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**కబురు న్యూస్, మహేశ్వరం:రంగారెడ్డి జిల్లా,జనవరి 4,**

పెద్ద చెరువు కట్ట ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11 డివిజన్ లోని పెద్ద చెరువు కట్టకు ఫెన్సింగ్ మరియు క్రీడా ప్రాంగణ అభివృద్ధి కొరకు ఒక కోటి ఎనబై లక్షల రూపాయలు నిధులతో శ్రీకారం చుట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి పనులు నెలరోజులు లోపట పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపులాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, మరియు స్థానిక కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్ కుమార్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, శీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పంతంగి మాధవి, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.





## కరాటే ఆత్మవిశ్వాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుంది..

- విద్యార్థులు తప్పకుండా నేర్చుకోవాలి...
- ప్రధానోపధ్యాయురాలు నీరజ..

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 4**

బాలికలు కరాటే శిక్షణతో ఆత్మవిశ్వాసాన్ని శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చునని, మొలంగూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ బాలికలకు సూచించారు. శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరా పట్నం మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడారు. బాలికల్లో మనో ధైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలలో కరాటే శిక్షణను అందజేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థిని ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత చదువుల వైపే ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ రక్ష.. ఒడితల ప్రణవ్ బాబు

**కబురు న్యూస్, హుజురాబాద్ జనవరి 4**

నిరుపేదలపాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామరక్షగా నిలుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు సుమారు 10లక్షల విలువ చేసే ఎల్ఓసీలను,సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ప్రమాద సమయాల్లో బాసటగా నిలుస్తూ ఆర్థిక స్థోమత సరిగా లేని కుటుంబాలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.





## విశాల తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి



**కబురు న్యూస్,హైదరాబాద్,జనవరి 04 :**

విశాల తెలంగాణ తెలుగు దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలండర్ ను తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజె అధ్యక్షులు కె. విరాహత్ అలీ శనివారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోఆవిష్కరించారు. శనివారం హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో పాటు టియుడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీ,చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబులు హాజరయ్యారై విశాల తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ మీడియా అనేది ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చూపించాలని వారు పేర్కొన్నారు. అంతకుముందు విశాల తెలంగాణ దినపత్రిక ఎడిటర్ కొండ కింది మాధవరెడ్డి అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో,చిన్న పత్రికల ఎడిటర్లు అశోక్,ఆజంఖాన్,బాలకృష్ణ,వెంకటయ్యతో పాటు పలువురు జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు

**కబురు న్యూస్, ఇల్లందకుంట జనవరి 4**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట గ్రామం నందుగల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమునందు 2024 ధనుర్మాస ముక్కోటి ఉత్సవములు పై విషయమును పురస్కరించుకుని తమరికి మనవి చేయునది ఏమనగా! సదరు దేవస్థానమునందు "ధనుర్మాస ముక్కోటి ఉత్సవములు" తేది: . ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భంగా తేది. 10.01.2025 శుక్రవారం రోజున ఉ॥గం॥ 05-30 ని? లకు శ్రీ స్వామివారు వైకుంఠ ద్వారం నుండి భక్తులకు (ఉత్తర ద్వార దర్శనం) దర్శనమిచ్చెదరు. మరియు తేది: 11.01.2025 శనివారం నాడు ఉ?గం॥ 10-00లకు శ్రీ గోదారంగనాయక స్వామి కూడారై ఉత్సవము. అమ్మవారి నోము జరుపబడును. ముఖ్యంగా తేది: 13.01.2025 సోమవారం రోజున ఉ॥గం॥ 10-00 లకు శ్రీ గోదారంగనాయకుల (ఆండాళ్) కళ్యాణ మహోత్సవము జరుపబడును. తేది: 16-12-2024 నుండి తేది: 14-01-2025 వరకు ఘనంగా నిర్వహించబడును. ముక్కోటి ఏకాదశి పర్వదినము , ఇట్టి కార్యక్రమములలో భగవత్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము, కార్యనిర్వాహణ అధికారి కందుల సుధాకర్ తెలియజేశారు





## బైకును ఢీ కొట్టిన కారు వ్యక్తికి తీవ్ర గాయాలు...

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 4**

ఓ కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన శనివారం కరీంనగర్ జిల్లా ,మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది గ్రామస్తులు ఈఎంటి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం తాడికల్ గ్రామానికి చెందిన తాళ్ల దేవేందర్ వ్యక్తిగత అవసరాల కోసం కేశవపట్నం వెళ్లి తిరిగి స్వగ్రామం తాడికల్ కు వస్తుండగా తాడికల్ గ్రామ శివారులోని పాత సినిమా టాకీస్ ఎదురుగా జాతీయ రహదారిపై కారు ఢీకొట్టడంతో దేవేందర్ కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనానికి గ్రామస్తులు సమాచారం అందించగా 108 వాహన సిబ్బంది గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ మతి గోపికృష్ణ ఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన దేవేందర్ కు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# ఎదురుదాడి రాజకీయాలు !



కబురు న్యూస్, డెస్క్ జనవరి 4:
తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే

ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

## ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం( ఆధ్యాత్మికం )



కబురు న్యూస్, డెస్క్ జనవరి 4:
ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

**ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి**
**తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు**
**ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ**



కబురు న్యూస్, డెస్క్ జనవరి 4:
కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి.

అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

కబురు
KABURU TELUGU DAILY
ఆదివారం జనవరి 5 2025

# జాన్వీకపూర్‌తో సినిమా చేయను: రామ్ గోపాల్ వర్మ




కబురు సినిమా జనవరి 4:
జాన్వీకపూర్ తో సినిమా చేసే ఉద్దేశం ప్రస్తుతానికి తనకు లేదని ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలిపారు. జాన్వీకపూర్‌ను ఆమె తల్లి శ్రీదేవి తో పోల్చి చూడటాన్ని ఆయన తోసిపుచ్చారు. శ్రీదేవి మరణించినా అభిమానుల ప్రేమ ఏమాత్రం తగ్గలేదని అందుకే ఈవిధంగా పోల్చి చూస్తున్నారని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.

"పదహారేళ్ళ వయసు' లేదా 'వసంత కోకిల'.. సినిమా ఏదైనా సరే శ్రీదేవి ప్రదర్శన మాత్రం అద్భుతంగా ఉంటుంది. నిజం చెప్పాలంటే ఆమె యాక్టింగ్ చూసిన తర్వాత నేనొక ఫిల్మ్ మేకర్‌ననే విషయం మర్చిపోయా. ఆమెని ఒక ప్రేక్షకుడిగా చూస్తూ ఉండిపోయా. అది ఆమె స్థాయి" అని ఆయన చెప్పారు. జాన్వీకపూర్‌తో సినిమా చేసే ఉద్దేశం ఏమైనా ఉందా? అని ప్రశ్నించగా.. "నాకు శ్రీదేవి అంటే ఇష్టం. ఆమెను ఎంతో అభిమానిస్తుంటా. ఇన్నేళ్ల కెరీర్‌లో చాలా మంది పెద్ద స్టార్స్, నటీనటులతో నేను కనెక్ట్ అవ్వలేకపోయా.



అలాగే, జాన్వీతోనూ సినిమా చేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు" అని చెప్పారు.

ఆ కల నిజ జీవితంలో నెరవేరలేదు కానీ... శ్రీదేవి కుమార్తెగా జాన్వీకపూర్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. 'ధడక్'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. అనంతరం బాలీవుడ్‌లో తెరకెక్కిన పలు చిత్రాల్లో నటించారు. ఇదిలాఉండగా, శ్రీదేవితో పోలుస్తూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేయడంపై గతంలో జాన్వీ స్పందించారు. "అమ్మతో నన్ను పోల్చి చూడటం అదృష్టంగా భావిస్తా. ఆమె వల్లే నాకు ఈ జీవితం లభించింది. ఇంతమంది అభిమానులను సంపాదించా. ఆమె నాకు ఎప్పటికీ ఆదర్శమే. నా నటనతో అభిమానులను ఎప్పుడూ నిరాశపరచను. వారంతా నాలో అమ్మను చూసుకుంటున్నారు. అందుకే అమ్మ శ్రీదేవితో పోల్చడం నా బాధ్యతను మరింత పెంచుతుంది" అని చెప్పారు. గతేడాది విడుదలైన 'దేవర'లో జాన్వీ టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఇందులో ఆమె తంగం అనే పాత్రలో మెరిశారు.



## మాధురి దీక్షిత్‌తో సినిమా.. పిచ్చి పట్టిందా అని తిట్టారు: దర్శకుడు


కబురు సినిమా జనవరి 4:
'దిల్', 'బేటా', 'రాజా' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ఇంద్ర కుమార్. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కెరీర్ ఆరంభంలో తాను దర్శకత్వం వహించిన పలు చిత్రాల గురించి మాట్లాడారు. 'దిల్', 'బేటా' సినిమాల విషయంలో కొంతమంది తన నిర్ణయాన్ని తప్పుపట్టారని వెల్లడించారు. ఆ సమయంలో మాధురి దీక్షిత్‌ను హీరోయిన్‌గా తీసుకునేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదని చెప్పారు."1990లో విడుదలైన 'దిల్' చిత్రాన్ని తెరకెక్కించాలనుకున్నప్పుడు హీరో పాత్రకు ఆమిర్ ఖాన్ సెట్ అవుతాడనిపించింది. అప్పటికి ఆయన 'ఖయామత్ సే ఖయామత్ తక్' తో విజయాన్ని అందుకుని ఉన్నారు. హీరోయిన్‌గా మాధురి దీక్షిత్‌ను తీసుకున్నా. అప్పటివరకూ ఆమె నటించిన ఏ సినిమా కూడా సక్సెస్ అయిన దాఖలాల్లేవు. ఆమెను అందరూ అన్‌లక్కీ స్టార్ అని పిలిచేవారు. ఏ సినిమాలో భాగమైతే అది ఫ్లాప్ అవుతుందని పేర్కొంటూ పలు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. వాటిని నేను ఏమాత్రం పట్టించుకోలేదు. నా కథలపై నమ్మకం ఉంచా. ఆమె మాత్రమే నా కథలోని పాత్రకు న్యాయం చేయగలదని నమ్మా. 'దిల్', 'బేటా' చిత్రాల కోసం ఆమెతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నా. ఈ విషయం తెలిసి చాలామంది నన్ను తిట్టారు. "పిచ్చి పట్టిందా. ఆమె నటించిన ఏ సినిమా విజయం అందుకోలేదు తెలుసా?" అని అన్నారు. 1988 అక్టోబర్‌లో మా సినిమా (దిల్) మొదలు పెట్టాం. అది షూట్‌లో ఉన్నప్పుడే ఆమె నటించిన 'తేజాబ్' విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 'రామ్ లక్ష్మణ్' రిలీజైంది. ఆమెకు ఉన్న ట్యాగ్ పోయింది. 'బేటా', 'దిల్' విశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి" అని దర్శకుడు చెప్పారు. 1988లో విడుదలైన 'తేజాబ్'తో విజయాన్ని అందుకున్నారు నటి మాధురి దీక్షిత్. అనిల్ కపూర్ హీరోగా నటించారు. ఎన్.చంద్ర దర్శకత్వం వహించారు. యాక్షన్ రొమాన్స్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకున్న ఈ సినిమాలోని 'ఏక్ దో తీన్' పాట ఒక సెన్సేషన్ క్రియేట్ చేసింది. మాధురి డ్యాన్స్‌కు సినీ ప్రియులు ఫిదా అయ్యారు.

## రామ్‌చరణ్‌ను తొలిసారి టీవీలో చూసిన క్లీంకార..

కబురు సినిమా జనవరి 4:
తమ కుమార్తె క్లీంకార కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తరచూ షేర్ చేస్తుంటారు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన . తాజాగా ఆమె పంచుకున్న క్లీంకార వీడియో నెటిజన్ల మది దోచేస్తుంది. ఇందులో పాప.. రామ్‌చరణ్ నటించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' వీక్షిస్తూ కనిపించింది. చరణ్ కనిపించగానే.. స్క్రీన్ వైపు చూపిస్తూ ముద్దుముద్దుగా మాట్లాడుతూ మురిసిపోతూ అలానే చూస్తూ ఉంది. తన తండ్రిని తొలిసారి టీవీలో చూసి క్లీంకార ఎంతో ఆనందం వ్యక్తంచేసిందని ఉపాసన పేర్కొన్నారు.

"ఆర్ఆర్ఆర్' చిత్రం మాకు ఎన్నోవిధాలుగా మధుర జ్ఞాపకాలు అందిస్తోంది. నాన్నను తొలిసారి టీవీలో చూసి క్లీంకార ఎంతో ఆనందించింది. రామ్‌చరణ్.. నీ విషయంలో ఎంతో సంతోషం, గర్వంగా ఉన్నా. 'గేమ్ ఛేంజర్' కోసం ఎదురుచూస్తున్నా" అని తెలిపారు. రామ్‌చరణ్ దంపతులకు 2023లో క్లీంకార జన్మించిన విషయం తెలిసిందే. పాపకు ఇబ్బంది కలగకుండా ఉండేలా ఈ దంపతులు ఎన్నో జాగ్రత్తలు పాటిస్తున్నారు. ఫ్యామిలీ ఫొటోలు పంచుకున్నా అందులో పాప ముఖాన్ని మాత్రం చూపించడం లేదు.

రామ్ చరణ్, ఎన్టీఆర్ హీరోలుగా దర్శకుడు రాజమౌళి తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఆర్ఆర్ఆర్' . భారీ వసూళ్లతోపాటు ఎన్నో రికార్డులు నెలకొల్పిన ఈ సినిమా తెర వెనుక సంగతుల సమాహారంగా 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' : డాక్యుమెంటరీని చిత్రబృందం సిద్ధం చేసింది. ఎంపిక చేసిన పలు థియేటర్లలో ఈ డాక్యుమెంటరీ గతనెల 20న రిలీజైంది . ప్రస్తుతం ఇది నెట్ ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది. 'గేమ్ ఛేంజర్' విషయానికి వస్తే.. రామ్‌చరణ్ నటించిన సరికొత్త చిత్రమిది. శంకర్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. కియారా అద్వాణీ కథానాయిక. అంజలి, శ్రీకాంత్, సముద్రఖని కీలకపాత్రలు పోషించారు. చరణ్ ద్విపాత్రాభినయం పోషించారు. దిల్ రాజు నిర్మాత. తమన్ స్వరాలు అందిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది



ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com